# తెలంగాణ కిరణం

గురువారం, ఆగష్టు 22, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 15 సంచిక : 97 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**- లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి**

**- హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ**



**హైదరాబాద్ :** బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డ్గి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా

2లో ▶

## చంపైయి సోరెన్ కొత్త పార్టీ

**- వేగంగా మారుతున్న జార?ండ్ రాజకీయ పరిణామాలు**

**- జేటఎంఎంలో అవమానాలు ఎదుర్కొన్నానన్న చంపయీ సొరేన్**

**- ప్రత్యామ్నాయాన్ని వెతుక్కోవాల్సిన సమయం ఆసన్నమయిందని వ్యాఖ్య**



**రాంచి (ప్రశ్న న్యూస్)** జర్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపైయి సోరెన్ కొత్త పార్టీ పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. జార?ండ్ ముక్తి మోర్చా నేతగా ఉన్న ఆయన హేమంత్ సోరెన్ ను సీబీఐ అరెస్టు చేసిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టారు. హేమంత్ సోరెన్ కు బెయిల్ వచ్చిన తర్వాత ఆయన రాజీనామా చేశారు. మళ్లీ హేమంత్ సోరెన్ సీఎం అయ్యారు. అయితే తనకు పార్టీలో అవమానాలు జరుగుతున్నాయని ఆయన గత వారం రోజులుగా అలజడి రేపుతున్నారు. బీజేపీతో చర్చలు జరిపారని ఆ పార్టీలో తన మద్దతుదారులతో కలిసి చేరిపోవడమే

2లో ▶



## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం

# భూ సేకరణకు ఆదేశాలు

**- అలైన్‌మెంట్‌లో మార్పులకు రేవంత్ రెడ్డి సూచన**

**హైదరాబాద్** రీజినల్ రింగు రోడ్డు పనుల్లో పురోగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు, రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలని రేవంత్ సూచించారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను సీఎంకు అధికారులు తెలిపారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని విషయంలో రోజు వారీగా ఏం చేశారు, ఏం పురోగతి సాధించారో ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలపాలని ఆదేశించారు. అదే విధంగా దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర విషయాలపై సైతం కలెక్టర్లు ప్రతి రోజు సీఎస్ కు వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణ పారదర్శకంగా జరగాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలపై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఒక సమీక్షకు తరువాతి సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పనుల్లో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి- ఆమన్‌గల్- షాద్ నగర్- చౌటుప్పల్ (మొత్తం 189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయిందన్నారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్రంతో చర్చించి, పనుల విషయంలో ముందుకు

2లో ▶

## రేవంత్ పాప పరిహారం కోసం

# ప్రార్థిస్తా

**- రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం**

**- యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు**



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల

2లో ▶

## రూ.2 లక్షల రుణమాఫీ

# హామీ బూటకం

- రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
- ప్రభుత్వం అర్థసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు




**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు

2లో ▶

## అక్రమ నిర్మాణాలు ఎవరివైనా

# కూల్చవేతలే

**- కెటిఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం - మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్** అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2లో ▶



## భక్తరామదాసు ధ్యానమందిరం

# ప్రారంభోత్సవం

**- పర్యాటకంగా నేలకొండపల్లి అభివృద్ధి: మంత్రి**



**ఖమ్మం :** నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో

2లో ▶

## మహిళల సామాజిక

# భద్రతకు కృషి

**- డ్రగ్స్ వల్లనే మహిళలపై అఘాయిత్యాలు**

**- మంత్రి సీతక్క వెల్లడి**



**హైదరాబాద్:** మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను

2లో ▶

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్నకు ఎప్పటిలాగే రాఖీ కట్టి

# శుభాకాంక్షలు తెలిపిన : తోట లహరి



**వేములవాడ, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** హైదారాబాద్ సచివాలయంలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలలో పాల్గొని అనంతరం నియోజకవర్గానికి విచ్చేసిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న గారికి ఎప్పటిలాగే రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి అన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా ఆశీర్వదంతో పాటు దైవ అనుగ్రహంతో ఆది శ్రీనన్న మరింత ఉన్నత పదవులు పొదలని శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు,

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆద్వర్యంలో 59వ రోజు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 59వ రోజు వద్లకొండ దేవ్ కృష్ణన్ గారి జన్మదినన్ని పురస్కరించకుని వారి కుటుంబ సభ్యులు మరియు కూరగాయల మౌనిక శేఖర్ గార్ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శ్రన్వాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్ధులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తోట రాజేష్ అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట రాజేష్, తోట రాము, అల్గం రాకేష్, బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు,

# మహిళల రక్షణ కోసమే షీ టీమ్లు.

**కమాన్ పూర్** మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న అన్నారు. పెద్దపల్లి లోని గాయత్రి ఇంటర్ మిడియాట్ కాలేజి విద్యార్థులకు భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత , సురేష్ తో పాటు విద్యార్థులు మరియు కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు మందులు అందజేయాలి



**కమాన్ పూర్** ప్రతి రైతుకు ఫెర్టిలైజర్ షాపు యజమానులు నాణ్యమైన విత్తనాలతో పాటు క్రిమిసంహారక మందులు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఫెర్టిలైజర్ షాపుల యజమానులను కోరారు. నూతనంగా బదిలీపై వచ్చిన గిరి రామకృష్ణను ఫెర్టిలైజర్ షాప్ యజమానులు పూలబోకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల్లో స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా పెట్టాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోలేటి రామన్న అధ్యక్షుడు. ఆకుల సదయ్య వైస్ ప్రెసిడెంట్ తోపాటు నాగారం కాశెట్టి పేరు శ్యామ్ పాదం శ్రీనివాస్ ఓలేటి అన్షుమ్ మాదాసు మహేష్

# నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**కమాన్ పూర్** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోనీ 700 సంవత్సరాలు పురాతన శ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో భూసాల కమల సత్యనారాయణ స్వామి మరియు వారి కుమారుడు శ్రీనివాస్ నాయుడు రమ్య గారి సహకారంతో నవగ్రహ మండపనిర్మాణం విగ్రహాల దాత సహకారంతో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి అర్చకులు కంజెర్ల సాగర్ గారి ఆధ్వర్యంలో 21. రోజు నుండి సాయంత్రం 5.00 గంటలకు నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు మొదలవుతున్నాయి 22 రెండు రోజులు పాటు కొనసాగుతాయి గురువారం రోజున ఉదయం 8.00 గంటలకు నూతన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుంది. కావున ఈ యొక్క కార్యక్రమానికి కల్వచర్ల గ్రామ ప్రజలందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు స్వీకరించి ఆ దేవ దేవుని కృపకు పాత్రులు కాగలరనీ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి కోరారు.

## భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభోత్సవం

ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# మహిళల సామాజిక భద్రతకు కృషి


గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు.మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు.మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బ్జడెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. 'అమ్మాయిలు మహిళల భద్రత మీా బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం' అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయన్నారు. టీసేఫ్ యాప్కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# నర్సాపురంలో దుకాణాల బంద్

**నర్సాపురం** ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలంటూ మాల మహానాడు చేపట్టిన బంద్ తో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో దుకాణాలు మూతపడ్డాయి హోటల్లు టిఫిన్ సెంటర్లు తెరుచుకోలేదు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. స్కూల్ బస్సుల్ని మాల మహానాడు నాయకులు కథలనివ్వలేదు. రోడ్లన్నీ నిర్మానుషంగా దర్శనమిచ్చాయి . ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆందోళనకారులు రాస్తారోకో చేసి వర్గీకరణను నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు

## హోం గార్డ్ భాస్కర్ తెగువతో

# తప్పిన తీవ్ర ప్రమాదాలు



**నాయుడుపేట** లారీ వేగంగా వెళుతూ పలు వాహనాలు ఢీకొట్టింది. డిఎస్పీ దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్న హోం గార్డు చొరవతో లారీ ఆగపోయింది. మరిన్నీ ప్రమాదాలు తప్పాయి. లారీ చెంబెడు నుండి వడ్ల లోడు తీసుకొని లారీ డ్రైవర్ ఫుల్ గా తాగి వాహనాన్ని వేగంగా నడపడంతో అడ్డువచ్చిన నాలుగు ఆటోల్ని నాలుగు బైకుల్నిఢీకొని వెళ్లిపోయింది. విషయాన్ని నాయుడుపేట డిఎస్పీ డ్రైవర్ హోంగార్డు భాస్కర్ కు అతని స్నేహితుడు సమాచారం ఇవ్వడంతో అతను వెంటనే స్పందించి నాయుడుపేట మల్లం జంక్షన్ దగ్గర లారీని నిలిపేప్రయత్నం చేసాడు. అక్కడ మరో రెండు లారీలు గుద్ది వచ్చేస్తుండగా వెనకాలనే ఫాలో అయ్యి నాయుడుపేట స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద లారీని ఆపివేసాడు. దాంతో ప్రమాదాలు తప్పాయి.

# కెమికల్ లోడులో గంజాయి స్మగ్లింగ్

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధి మందలపల్లి రాష్ట్రీయ రహదారి వద్ద ఒరిస్సా నుండి నాసిక్ కు తరలిస్తున్న గంజాయి ని పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర నెంబర్ ప్లేట్ తో ఉన్న డిసిఎం వాహనంలో కెమికల్ లోడ్ లో కింద భాగంలో 275 ప్యాకెట్లలో 508 కేజీల గంజాయి ప్యాకెట్ లను ఉంచి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, దమ్మపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. నాసిక్ జిల్లాకు చెందిన 12 మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఒడిస్సా నుండి నాసిక్ వరకు ఈ గంజాయి రవాణా చేస్తున్నారని, ఇలా తరలించిన గంజాయి ని పూణే ,ముంబై రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందని, ఈ ముఠాలో ఆరుగురు వ్యక్తులను పట్టుకోగా మరో ఆరుగురు వ్యక్తులు పరారీలో ఉన్నట్టు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

# ఆంక్షలు లేని రుణమాఫి అందచేయాలి

**నిజామాబాద్** రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేని రుణమాఫీ రైతులకు వెంటనే అందజేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన అంటు తెలంగాణ ప్రజలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ బీజేపీ విలీనమంటూ ప్రజలను కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ? కాంగ్రెస్ నాయకులు పదేపదే ఇందిరమ్మ రాజ్యమని మాట్లాడుతున్నారన్నారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ పాలన వచ్చేలా ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజలందరూ కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారన్నారు

# కామారెడ్డి బంద్

**కామారెడ్డి** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడిని ఖండిస్తూ కామారెడ్డి పట్టణ బంద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సంపూర్ణంగా బంద్ కొనసాగుతుంది. ఈ బంద్ లో భాగంగా వర్తక వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు షాపింగ్ మాల్ లు పెట్రోల్ బంకులు, పలు వర్తక, వాణ్జిజ్య దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ బంద్ కు ప్రజల నుంచి పూర్తిగా మద్దతు లభించింది. ఈ బంద్ కారణంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లింగం మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నేడు కామారెడ్డి పట్టణ బంద్ కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ బంద్ కు అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు, పలు దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నట్టు తెలిపారు. భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా రూరల్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు

**ఖమ్మం** రూరల్ మండలం మద్దులపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను వెనుక నుంచి బోలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యువకుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుల వివరాలు తెలియాల్సి ఉంది

## ఆశ్రమం పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో పర్యటిస్తున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సున్నంబట్టి ఆశ్రమం పాఠశాలను ఆకస్మికి తనిఖీ చేశారు.విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన మంత్రి విద్యార్థులు పెద్దవాళ్ళు అయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి వసతులపై ఆరా తీశారు. భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగారు. ఎవరికీ భయపడాల్సిన పనిలేదని,స్వయంగా తానే వచ్చాను గనుక ఎలాంటి లోటు పాట్లున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# చంపైయి సోరెన్ కొత్త పార్టీ

మిగిలిందని అనుకున్నారు. ఆయనతో ఐదారుగురు జార్ఖండ్ ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.అయితే చంపైయి సోరెన్ మాత్రం తన ముందు మూడు దారులు ఉన్నాయని ప్రకటించారు. రిటైర్మెంట్ కావడం .. కొత్త పార్టీని ఏర్పాటు చేసుకోవడం.. పొత్తులుపెట్టుకోవడం అని చెప్పుకొచ్చారు. రిటైర్మెంట్ అయ్యే అవకాశం లేదని.. రాజకీయాల్లో కొనసాగుతానని ప్రకటించారు. కొత్త పార్టీ పెట్టకుంటానని స్పష్టం చేశారు. తనతో కలసి వచ్చే వాళ్లు రావొచ్చన్నారు. జార?ండ్లో వచ్చే నవంబర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ కారణంగా ఎంత మంది ఎమ్మెల్యేలను చంపైయి సోరెన్ ఆకర్షించినా ప్రస్తుతానికి ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమీ లేదని భావిస్తున్నారు. చంపైయి సోరెన్ తిరుగుబాటుతో జార్ఖండ్ ముక్తి మోర్చా చీలుతుందా సమైక్యంగా హేమంత్ సోరెన్ వైపే ఉంటుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.జార్ఖండ్లో రాష్ట్ర ఏర్పాటు కోసం జేఎంఎం పార్టీ ఆవిర్భవించింది. ఉద్యమం ద్వారా అనుకున్నది సాధించింది. హేమంత్ సోరెన్ తండ్రి షిబూసోరెన్ ఉద్యమాన్ని నడించారు. ఆయన వయసు కారణంగా రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన వారసత్వాన్ని అంది పుచ్చుకుని హేమంత్ సోరెన్ జార్ఖండ్లో కీలక నేతగా ఎదిగారు. మొదటి నుంచి జేఎంఎం కాంగ్రెస్ మిత్రపక్షాల్లో ఉంది. ఇప్పటికీ యూపీఏలో భాగస్వామినే. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ క్రమంలో బీజేపీ అక్కడ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తీరాలన్న పట్టదలతో జేఎంఎం కీలక నేతలను ఆకర్షిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి అయిన చంపైయి సోరెన్ ను పార్టీలో చేర్చుకోవడం కన్నా ఆయనతో సొంత పార్టీ పెట్టించి పోటీ చేయించడం వల్ల జేఎంఎం ఓట్లు చీలిపోతాయని దాని వల్లనే ఎక్కువ బీజేపీకి లాభం కలుగుతుదంని బీజేపీ వ్యూహకర్తలు అంచనాకు వచ్చినట్లుగా తెలుస్తోంది. అందుకే ఆయనను పార్టీలో చేర్చుకోవడం కన్నా సొంత పార్టీ వైపు ప్రోత్సహించారని అంటున్నారు.

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్రావు తేల్చిచెప్పారు.

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణకు ఆదేశాలు

సాగాలని రేవంత్ సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్ను గూగుల్ మ్యాప్ లో సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్మెంట్లో కొన్ని మార్పులు చేయాలని సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్మెంట్ ఉండాలన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించి, అందజేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా అధికారులకు రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాల్నారు. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా నిర్మాణాలు ఉండాలని సూచించారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం పాల్గొన్నారు.

# రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం

నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్ల శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చవేతలే

అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేద్కర్కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్ పేయీ విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు. గురువారం రోజున బీఆర్ఎస్ నిర్వహించే ధర్నాకు కనీసం వెయ్యి మంది రారంటూ మంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## మహిళా డాక్టర్ పై హత్యాచార ఘటన

# నిందితులను కఠినంగా శిక్షించాలి



**జోగులమ్మ గద్వాల ఆగస్టు 21, (తెలంగాణ కిరణం): గద్వాల:** కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థిని అత్యాచారం, హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ జెడ్పీచైర్ పర్సన్ సరిత, గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కోల్‌కత మహిళా డాక్టర్ పై జరిగిన ఘటనకు నిరసనగా వైద్యులు, వైద్య సిబ్బంది చేపడుతున్న నిరసన కార్యక్రమానికి వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి, మహిళలకు భద్రత లేకపోవడం వ్యవస్థ వైఫల్యమేనని విమర్శించారు. ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్లకు తగినంత భద్రతా చర్యలను ఏర్పాటు చేయాలని కోరారు. పిజి మెడికల్ విద్యార్థినిపై క్రూరమైన ఘటనలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్, నరహరి గౌడ్, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, కొటేష్, అల్వాల రాజశేఖరరెడ్డి, భాస్కర్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, రంజిత్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, గోపాల్ వర్మ ,కేడిఆర్ మధు, కుర్వ శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువతకు ఆదర్శం తులసిరెడ్డి

**- పర్వత శిఖరాలు అధిరోహించిన భౌరంపేట్ యువకుడికి ఘన సత్కారం**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట్ గ్రామ యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోని ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ నెల 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐరోపా ఖండంలోని 5642 మీటర్ల ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి. భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి తాను అధిరోహించిన పర్వత శిఖరాల గురించి వివరించారు. వారిని కౌన్సిలర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని శిఖరాలను అధిరోహించి యువతకు ఆదర్శంగా నిలవాలని, అలాగే మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎత్తయిన పర్వతాలను అధిరోహించాలంటే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడమే. దాని కోసం ఎన్నో రోజుల కఠిన శిక్షణ పొంది ఉండాలన్నారు.భౌరంపేట్ గ్రామానికి చెందిన తులసిరెడ్డి 2016 లో తన గ్రాడ్యుయేషన్ అనంతరం పర్వత శిఖరాలను అధిరోహించాలని ఆసక్తితో అప్పటి నుండి శిక్షణ పొంది మొదటి సారిగా 2022 లో ఆసియా ఖండం, భారతదేశం లోని లడఖ్ లో 3610 మీటర్ల ఎత్తయిన స్టాక్ కాంగ్రి పర్వతాన్ని అధిరోహించారు. అదే స్ఫూర్తితో 2023 సంవత్సరంలో కాశ్మీర్ లోని 4190 మీటర్ల ఎత్తయిన గగ్రేట్ లేక్స్ ను, ఆఫ్రికా ఖండంలో 5859 మీటర్ల ఎత్తయిన ఖిల్లిమంజారో పర్వతాన్ని అధిరోహించి తన సత్తా చాటారు.

# ఎన్సీడీ ఫాలోఅప్ కేసులు ప్రతినెల

# క్రమం తప్పకుండా చేయాలి

**- స్టేట్ సివి హెచ్వో డాక్టర్ అబ్దుల్ వాసి**



**గద్వాల్, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** గద్వాల జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం డి .ఎం.హెచ్.ఓ డాక్టర్ సిద్ధప్ప ఆదేశాల మేరకు, మరియు ప్రోగ్రాం అధికారి జి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య అధికారి సి వి హెచ్ ఓ అబ్దుల్ వాసే విచ్చేసి.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు, మరియు హెల్త్ సూపర్వైజర్లకు, ఎన్సిడి స్క్రీనింగ్ పై రివ్యూ తీసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల నెల గ్రామాలలో ఉన్నటువంటి బీపి షుగర్ పేషెంట్లకు, మందులు పంపిణీ చేసి,ఆన్లైన్ నందు ఎంట్రీ చేయాలని తెలిపారు, అదేవిధంగా హెల్త్ సూపర్వైజర్లు ఇట్టి కార్యక్రమం పై పర్యవేక్షణ చేయాలని మరియు ఏఎన్ఎం స్క్రీనింగ్ గ్రామాల యందు క్వాలిటీ గా క్యాంపులను ఏర్పాటు చేసి, 30 సంవత్సరముల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ జరపాలని, మెడికల్ ఆఫీసర్ లాగిన్ కి పంపించి స్కానింగ్ జరపాలని ఈ సందర్భంగా తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్ , డిడియం రామాంజనేయులు, కళ్యాణి, వివిధ ప్రాథమిక మెడికల్ ఆఫీసర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కారణాలతో లీవ్‌పై వెళ్లిన గద్వాల్ సిఐ

**- ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవు**

**- గద్వాల డిఎస్పి సత్యనారాయణ**



**గద్వాల, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తు న్న బీమ్ కుమార్ వ్యక్తిగత కారణాలతోనే సెలవు పై వెళ్లారని, లీవ్ లో వెళ్ళడానికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని గద్వాల డీఎస్పీ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గద్వాల్ సీఐ సోదరుడికి పెరాలసిస్ స్ట్రోక్ రావడం వల్ల కర్నూల్ లోని ఒక హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారని అందుకు సి ఐ మూడు రోజుల పాటు లీవ్ పై వెళ్ళడం జరిగిందనీ, ఇందులో ఎలాంటి రాజకీయ వత్తిళ్లు గానీ ,రాజకీయ కారణాలు గాని లేవని గద్వాల డీఎస్పి ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట

## సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలలు మాల మహానాడు కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దుబ్బాక నవీన్ అన్నారు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి బహుజన సమాజ్ పార్టీ మాయావతి,లోక్ జనశక్తి పార్టీ కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్,రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే,చంద్రశేఖర్ ఆజాద్, మాల మహానాడు మాల సంఘాల జేఏసీ ఎస్సీ వర్గీక న వ్యతిరేక పోరాట సమితి అలాగే ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరనను వ్యతిరేకిస్తున్నారని దుబ్బాక నవీన్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిల్లా సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అన్నారు రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు సుప్రీంకోర్టు తీర్పు క్రిమిలేయర్ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మారమ్మ ఆనాడు జనరల్ సెక్రెటరీ దుబ్బాక నవీన్, జాతీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ ,కుత్బుల్లాపూర్ మాజీ దళిత సంఘాల చైర్మన్ సత్యనారాయణ,తెలంగాణ స్టేట్ మాల మానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లవ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ ,వినోద్, హెచ్ఎంటి కుమార్, కరాటి శంకర్, ఆగమయ్య, రాజశేఖర్, ఖమ్మం బుచ్చయ్య, నరసింహులు, సత్యనారాయణ, మిట్కాన్ కూడా ,బాలయ్య, రామకృష్ణ, నరహరి, అనిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర సహా

## ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా "లక్ష్మణ్ బొమ్మిడాల"



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** లక్ష్మణ్ బొమ్మిడాల పై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల ఆనంద్ గౌడ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ నియమ్మక పత్రాన్ని అందించడం జరిగింది.లక్ష్మణ్ బొమ్మిడాల మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు,ఆదర్శాలకు ,అంకితమై, నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని,మా ప్రాంతంలో వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు ద్వారా సమస్యలు పరిష్కరించడంతోపాటు పార్టీని సంస్థగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో పార్టీని మరింత విస్తరించడానికి కృషి చేస్తానని నాకు ఈ బాధ్యత అందించినందుకు కేంద్రమంత్రి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు అయిన డాక్టర్ కోవ లక్ష్మణ్ అన్న కి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అయిన ఈటల రాజేందర్ అన్న కి,మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ అయినా డాక్టర్స్ మల్లారెడ్డి అన్న కి, తెలంగాణ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడైన గంధమల ఆనంద్ అన్న కి,తెలంగాణ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన నందనం దివాకర్ అన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట

# శాంతియుత నిరసన కార్యక్రమం



**సిరిసిల్ల, ఆగస్టు21, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా బుధవారం రోజు ఉదయం ఏబిసిడి వర్గీకరణ భాగంలో భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా మాల మహానాడు నాయకులను అరెస్టు చేసినందుకు గాను రాజన్న సిరిసిల్ల జిల్లా%ఎ%ప్రజా సమీకృత సేవ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రవివర్మ అక్రమ అరెస్టులపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తూటు పొడిచే పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగం సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణను రీ పిటిషన్ వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబిసిడి వర్గీకరణ రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్లో చేయాలని రిజర్వేషన్ 30 శాతం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు నాయకులు, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# రక్షా బంధన్ సందర్భంగా..

## కొలన్ హన్మంత్ రెడ్డి కి రాఖీ కట్టిన "మహిళలు"

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. హన్మాంతన్న అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అక్కా చెల్లెళ్ళందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమలో నాగమణి, అరుణ, అన్నపూర్ణ, పద్మ రెడ్డి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్‌కు

# వినతి పత్రం అందజేత

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ**



**సిరిసిల్ల, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేఖరి):** ఈ నెల 1న సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ తీర్పును నిరసిస్తూ జాతీయ స్థాయి పిలుపుమేరకు భారత్ బంద్ ను పురస్కరించు కొని మీ ద్వారా భారత ప్రధానమంత్రి కార్యాలయానికి ఈలేఖను పంపించడం గూర్చి విజ్ఞప్తి రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులమైన మేము మీ దృష్టికి తేవడం ఏమనగా ప్రపంచ ప్రజాతంత్ర మేధావి బోధిసత్వ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి పార్లమెంటు వ్యవస్థను రాష్ట్రపతి అధికారాలను నిర్వీర్యం చేస్తూ ఇచ్చిన ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం దేవేంద్ర సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు నంబర్ 2317 ఆఫ్ 2011 కేసులో ఈనెల 01-08- 2024 తేదీన ఇచ్చిన షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ తీర్పులో షెడ్యూల్డ్ కులం అధికరణం 341 షెడ్యూల్డ్ తెగల అధికరణం 342 పార్లమెంటుకు రాష్ట్రపతికి ఉన్న హక్కులను కాదని రాష్ట్రాలు ఎస్సీ ఎస్టీల ఉప వర్గీకరణ కోరవచ్చు అంటూ లేని హక్కులను ఆపాదించడం క్రిమిలేయర్ ఎస్సీ ఎస్టీలకు వర్తించదని సుప్రీంకోర్టు 9 మంది జడ్జిల ధర్మాసనం ఇంద్రసహని కేసులో స్పష్టంగా పేర్కొన్న ఆ తీర్పుకు విరుద్ధంగా ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఎస్సి ఉప వర్గీకరణ కేసుతో ఎటువంటి సంబంధం లేని ఎస్టీలకు కూడా ఆపాదిస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ ఉప వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో బుధవారం రోజు శాంతియుత భారత్ బంద్ పురస్కరించుకొని మీ ద్వారా మేము సమర్పిస్తున్న మా డిమాండ్ల లేఖను భారత ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించి భారత రాజ్యాంగాన్ని పార్లమెంటు వ్యవస్థ గౌరవాన్ని కాపాడగలరని విజ్ఞప్తి. డిమాండ్స్- రాజ్యాంగ వ్యతిరేకంగా ఇచ్చిన ఎస్సీ ఉప వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు వెంటనే రీ కాల్ చేయాలి. రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ ఉప వర్గీకరణ తీర్పును రద్దు చేస్తూ తీర్మానం చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను యుద్ధ ప్రాతిపాదికన భర్తీ చేయాలి. ఎస్సీలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం ఉపవర్గీకరణ చేయకుండా అదనంగా 10 శాతం రిజర్వేషన్ ఇస్తూ ఇంకా అందని ఎస్సీలకు అందించాలి. షెడ్యూల్డ్ కులం అధికరణ 341 షెడ్యూల్డ్ తెగల అధికరణ 342 లను ఎలాంటి మార్పులు చేర్పులు చేయకుండా భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని ఉద్యమ జై భీమ్ లతో.. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ తుంగ శివరాజ్, బూర యాదగిరి కో కన్వీనర్, జక్కుల యాదగిరి, రంజిత్,బండ నాంపల్లి, హరీష్, సంపత్ కుమార్, నరేష్, రవివర్మ, సాయి చందు, జంగం నరేష్, సాత్విక్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలాల నుంచి వచ్చిన మాల మహానాడు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 17వ పోలీస్ బెటాలియన్ లో పాత సామాన్ల వేలం



**సిరిసిల్ల, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్నసిరిసిల్ల 17వ బెటాలియన్ లో వస్తువుల వేలం- బెటాలియన్ కమాండెంట్ ఎస్ శ్రీనివాస రావు సర్దాపూర్ లోని పాత పరుపులు, ఇనుప మంచాలు, వుడ్ సామానులు, ప్లాస్టిక్ సామానులు, టేబుల్స్, కుర్చీలను తేదీ 27-08-2024 రోజున ఉదయం 10:30ని:లకి బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ లో వేలం వేయనున్నట్లు బెటాలియన్ కమాండెంట్ ఎస్ శ్రీనివాస రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఇతరత్రా సమాచారం కోసం 8712657570 ఫోన్ నంబరును సంప్రదించండి.

## డాక్టర్ పెంచలయ్యకు "ఘన సన్మానం"



**సిరిసిల్ల, ఆగస్టు21, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా తేదీ 20-08-2024 రోజున వేములవాడ ఏరియా హాస్పిటల్ కు డాక్టర్ ప్రముఖ సర్జన్ పెంచలయ్య సూపరిండెంట్ గా బాధ్యత చేపట్టారు. సిరిసిల్ల డిసిహెచ్ గా వచ్చినందుకు గాను సిరిసిల్ల డిస్టిక్ పాస్టర్స్ రెవరెండ్ సునీత్, ఎక్సెలెన్సెస్ బైబిల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇస్సాకు, సాల్మన్, అరుణ్ కుమార్, తుకారాం, జీవన్, సామ్యేలు, ఎలీషా, శేఖర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

## భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలలు మాల మహానాడు కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దుబ్బాక నవీన్ అన్నారు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి బహుజన సమాజ్ పార్టీ మాయావతి,లోక్ జనశక్తి పార్టీ కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్,రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే,చంద్రశేఖర్ ఆజాద్, మాల మహానాడు మాల సంఘాల జేఏసీ ఎస్సీ వర్గీక న వ్యతిరేక పోరాట సమితి అలాగే ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరనను వ్యతిరేకిస్తున్నారని దుబ్బాక నవీన్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిల్లా సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అన్నారు రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు సుప్రీంకోర్టు తీర్పు క్రిమిలేయర్ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మారమ్మ ఆనాడు జనరల్ సెక్రెటరీ దుబ్బాక నవీన్,జాతీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ ,కుత్బుల్లాపూర్ మాజీ దళిత సంఘాల చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ స్టేట్ మాల మానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లవ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ ,వినోద్, హెచ్ఎంటి కుమార్, కరాటి శంకర్, ఆగమయ్య, రాజశేఖర్, ఖమ్మం బుచ్చయ్య, నరసింహులు, సత్యనారాయణ, మిట్కాన్ కూడా ,బాలయ్య, రామకృష్ణ, నరహరి, అనిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలి

**- పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి**




**యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 21, (తెలంగాణ కిరణం ప్రతినిధి ):** భారత దేశంలో మేకాలె ప్రవేశపెట్టిన బానిస విద్యను రూపుమాపి,శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పంగ రవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లానియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ప్రభుత్వడిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బుధవారం బి. శ్రవణ్,టీ.శ్రవణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పంగ రవి మాట్లాడారు.బ్రిటిష్ కాలంలో తీసుకువచ్చిన మెకాలే విద్యా విధానాన్ని నేటి పాలకులు అనుసరిస్తున్నారని,ఈ మెకాలే విద్యా విధానాన్ని రూపుమాపి శాస్త్రీయ విద్యా విధానాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బ్రిటిష్ వారు వారి పాలనకు అనుకూలంగా భారత దేశంలో గుమస్తాగిరి, బానిస విద్యను ప్రవేశపెట్టారని, అదేవిదానాన్ని నేటి పాలకులు అవలంబించడం వల్ల విద్యార్థి యువత,బానిస విద్యా విధానాన్ని అభ్యసించి మేధో బానిసలుగా తయారవుతారని, అందుకు ఈ విద్యా విధానాన్ని పూర్తిగా రూపుమాపి శాస్త్రీయ విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పి డి ఎస్ యు విద్యార్థి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా అంగడి కరుణాకర్(ఆలేరు) ఉపాధ్యక్షులుగా తుంగ శ్రవణ్ కుమార్ (రాజపేట)కార్యదర్శిగా బూడిద శ్రవణ్ కుమార్(యాదగిరి గుట్ట)సహాయ కార్యదర్శిగా అంగడి సూర్యం (ఆలేరు)కోశాధికారిగా నాగెల్లి ప్రశాంత్ (పోచంపల్లి)కార్యవర్గ సభ్యులుగా బరిగె శివ(యాదగిరి గుట్ట) సిరిపంగి శివ(సంస్థాన్ నారాయణపురం)ఫంగ సుధీర్(ఆలేరు)కొమ్ము చంటి (పోచంపల్లి)పంగ కల్పన(ఆలేరు) తోపాటు మొత్తం 13 మందితో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## సిమెంట్ రోడ్డు రిపేరు చేయాల

**- ప్రయాణికుల, పాదాచారుల ఇబ్బందులు తొలగించాలి**





**యాదాద్రి భువనగిరి, ఆగస్టు,21, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణం నడి బొడ్డున (బొడ్రాయి వద్ద), ఇంకా ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలో ని అనేక చోట్ల ఇలాంటి పరిస్థితులే కనిపించడం అతిశేయోక్తి కాదు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పాలకులు మాత్రం ప్రజలకు నాణ్యమైన పనులు చేయడం లేదని ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్ల వల్ల వాహనాలు మాటి మాటికీ రిపేర్లు అవుతున్నా యని వెళ్లే గమ్యాన్ని సమయానికి చేరలేక పోతున్నామని అధికారులకు, పాలకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం కనిపించడం లేదన్నారు.ఆలేరు బొడ్రాయి సమీపంలో ఆంజనేయ స్వామిఆలయం, రంగనాయకుల ఆలయం, చాముండేశ్వరి సంతోషి మాతా ఆలయం, నీల గౌరమ్మ ఆలయం, ఈదమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయం, గడి మైసమ్మ వంటి పలు ఆలయాలు ఉన్నాయని అందులో నీలగౌరమ్మ ఆలయం పునర్నిర్మాణం త్వరగా చేపట్టాలని, ఈ ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. ఆలేరుపట్టణంలో రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణం ఆలస్యం కావడంతో వాహనాలు, ప్రయాణికులు, ప్రత్యామ్ న్యాయంగా రోడ్డు లేక పోవడంతో పట్టణంలోని చిన్న చిన్న ఇరుకు రోడ్ల నుండి మెయిన్ రోడ్డు వరకు పట్టణ ప్రజలను చిరునామా అడుగుచూ ఇబ్బందులతో చేరుకుంటున్నారు. ఎన్నికల్లో హామీలకను గుణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు సేవలందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తున్నా..

**- రాజకీయ లబ్ధి కోసమే రుణమాఫీ పై ధర్నాలు**
**- తండ్రి చాటు బిడ్డగా, మామ చాటు బిడ్డగా రాజకీయాల్లోకి రాలేదు**
**- దేశ చరిత్రలోనే కొత్త రికార్డు తెలంగాణ రైతుల రుణ మాఫీ**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ఆగస్టు 21, (తెలంగాణ కిరణం విలేకరి):** ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధ వారం వేములవాడ పట్టణంలోని 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలవాలని అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలన్నారు. 10 సంవత్సరాల ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడి ప్రజాపాలన కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే వస్తుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యలపై ఆర్జీలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతున్నాం.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు పోతున్నాం అన్నారు. ఇప్పటికే గృహజ్యోతి కింద 200 వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నాం, రైతులకు ఉచిత విద్యుత్ , ఆనాడు రైతులకు కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందని గుర్తు చేశారు.. గతంలో రెండు లక్షల రాజు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని నేడు దాని 10 లక్షలకు పెంచామన్నారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేత మైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలం లో రుణమాఫీ చేశామన్నారు. రెండు లక్షల రుణ మాఫీకి చేసి రైతులందరికీ మళ్ళీ పాస్ పుస్తకాలు విడుదల అయ్యేలా చేశాం. జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చి కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నమ్మన్నారు. అనాడు ధనిక రాష్ట్రమని చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఏకకాలంలో చేసిన దాఖలాలు లేవన్నారు. మొదటి సారి 2014 లో వారు ఇచ్చినది 16 వేల కోట్లు మాత్రమే అని రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి 2018,2019,2020, లో సున్నా మాఫీ చేశారని తర్వాత ఎలక్షన్ల ముందు 16 వేల కోట్లు అందులో రెండు లక్షల 26 వేల మంది రైతుల 1446 కోట్లు బ్యాంకు ఖాతాలు సరిగా లేవని చెప్తే ఆ మొద్దు ప్రభుత్వం తిరిగి రైతులకు ఇవ్వలేదన్నారు. లెక్కల ప్రకారం చూస్తే 23 వేల కోట్లు ఇవ్వాలి కానీ 11 వేల కోట్ల ఇచ్చి రైతులకు 8579 కోట్లు ఎగ్గొట్టిందన్నారు. వారు 10 సంవత్సరాలలో మొత్తం రైతు రుణమాఫీ 27 వేల కోట్లు చేస్తే కేవలం ఎనిమిది నెలలోనే 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామన్నారు. దీన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్లకి ధర్నా చేస్తున్నారు.. రోడ్లోకి ధర్నా చేస్తున్న నాయకులు రుణమాఫీ పొందారని సాటి రైతులే చెప్తున్నారు.. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రైతుల రుణమాఫీలను చేసే బాధ్యత మాదన్నారు. నిన్నటి రోజున ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు బ్యాంకర్లతో కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి రుణమాఫీ కాని వారిని గుర్తిస్తున్నామన్నారు. తెలంగాణ పదాన్ని తమ పార్టీ నుంచి తీసివేసి బిఆర్ఎస్ గా మారిన రోజే తెలంగాణ ప్రజల నుండి పేగు బంధాన్ని తెంపేసుకున్నది.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెడతామని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల సగర్వంగా పెడతామని అన్నారు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం మధ్యలో రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం బయట పెడతామంటే వారు మాట్లాడే మాటలు చూస్తే నవ్వొస్తుంది అన్నారు. రాజీవ్ గాంధీ , ఇందిరాగాంధీ మన దేశం కోసం ప్రాణాలర్పించారని, అట్లాంటి కుటుంబం నుంచి వచ్చి ప్రధానమంత్రిగా అయ్యాక 18 సంవత్సరా లకే ఓటు హక్కు, సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చారని, ఢిల్లీ నుంచి గల్లీకి నేరుగా నిధులు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. నేను ఒక టీవీ డిబేట్లో తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ భర్త రాజీవ్ గాంధీ అంటే ఒక మాట అంటే దాన్ని పట్టుకొని బిఆర్ఎస్ నాయకులు ట్రోల్స్ చేస్తున్నారని పెద్దవారిని గౌరవించడం మన సంప్రదాయమని అట్లాంటి సంస్కారం లేని బిఆర్ఎస్ పార్టీ వారు ట్రోల్స్ చేస్తున్నారని అన్నారు. ఏదో ఎమ్మెల్యే పదవి నాకు రాకరాక వచ్చిందని కొందరు అంటున్నారని, మీలాగా ఎమ్మెల్యే పదవి లేకుంటే విదేశాల్లో ఉండడం లేదని, మీలాగా పట్నంలో ఉండలేనని ఓడిన ప్రజల మధ్యలో ఉన్నానని అన్నారు. పదవి వస్తే బాధ్యత యుతంగా ప్రజాసేవ చేసుకుంటూ ముందుకు పోతున్నానన్నారు.. ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చే విధంగా ఆ పదవి ఇచ్చిన ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. మళ్లీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్న టిఆర్ఎస్ నాయకులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తానంటే సగటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఊరుకోదని అన్నానన్నారు. మరోసారి అంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీస్తారని హెచ్చరించనని అన్నారు. మేము ప్రజలం మధ్యలో నుండి వచ్చాము, మీలాగా ఓ తండ్రి చాటి బిడ్డను, మామ చాటు బిడ్డగానూ రాలేదన్నారు.. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాటం చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని గుర్తు చేశారు. భారత దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఆ మహనీ యుడి ప్రతిమను భావితరాలకు స్ఫూర్తిగా ఉండేలా వారు చేసిన సేవలు కొనియాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ముందు పెడితే ఏం తప్పని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదు అన్నారు. మహనీయుల విగ్రహాలు వారి నుంచి స్ఫూర్తి పొందడానికి పెట్టుకుంటామని,తెలంగాణ తల్లిని గౌరవించుకొని సగర్వంగా సచివాలయం లోపల పెడుతున్నామన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉంటాయని అన్నారు... ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా ముందుకు పోతామన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఖని లో జాతీయ మాల మహానాడు భారీ నిరసన

**- ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి దళితులను బలహీన పరుస్తున్నారు**
**- సామాజిక న్యాయానికి రాజ్యాంగానికి విరుద్ధం**
**- రామగుండం నియోజకవర్గ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మాలెం మధు**




**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేఖరి:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపుమేరకు భారత్ బంద్ లో భాగంగా జాతీయ మాల మహానాడు గోదావరిఖని చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఏర్పాటును నిరసిస్తూ చౌరస్తా లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు మాలెం మధు మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి దళితులను బలహీనపరుస్తున్నారని అన్నారు పేరుతో దళితులను అన్యాయం చేస్తున్నారన్నారు ముఖ్య సలహాదారులు ఎరుకల లక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని అన్నారు దళితులను గ్రూపులుగా వర్గీకరించి వారి ఐక్యతను బలహీనపరిచి రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నామన్నారు సామాజిక న్యాయానికి రాజ్యాంగానికి విరుద్ధమన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల వెంకటేష్ కార్పొరేషన్ అధ్యక్షులు మాలే మధు ప్రధాన కార్యదర్శి నంది నాగేశ్వరరావు ఎరుకల లింగమూర్తి నూకాలమండయ్య దాసరి రామస్వామి దాసరి రమేష్ దాసరి కృష్ణయ్య దిగుట్ల మల్లయ్య మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎరుకల రాజకిషోర్ దీపక్ సుధీర్ మరియు ఎరుకల నాగరాజు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్ళికి ఆర్థిక సహాయం

**- పుస్తే మట్టెలు చీర మరియు 54,230 రూపాయలు 50 కిలోల బియ్యం అందించిన స్వర్ణకార సంఘం**



**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేకరి:** స్థానిక గోదావరిఖని ఎల్బీనగర్ నిరుపేద కుటుంబానికి చెందిన స్వర్ణకారుడైన సిరికొండ వెంకటేశ్వర్లు బంగారు పనులు తగ్గడంతో ఆర్థిక ఇబ్బందులతో కూతురు వివాహం సహాయార్థమై స్థానిక రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్ ను సంప్రదించడం తో, వారు స్థానిక స్వర్ణకారుల సహకారంతో 54,230 రూపాయలు 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. అలాగే పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు మరియు వారి కమిటీ సభ్యుల సహకారంతో పుస్తె మెట్టెలు పెళ్లి చీర అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం కోశాధికారి కట్ట శ్రీధరాచారి, ఉపాధ్యక్షులు శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్ సహాయ కార్యదర్శి కందుకూరి రాజు, మరియు కమిటీ సభ్యులు, స్థానిక స్వర్ణకారులైన దేవరకొండ శ్రీను, దేవరకొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో పనిచేసే కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి

**- చిలుక శంకర్ ప్రధాన కార్యదర్శి పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐ ఎఫ్ టి యు**



**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేకరి:** పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడు తూ రామగుండం ఎరువుల కర్మాగారంలో సుమారు మూడు సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. కంపెనీలో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎరువుల ఉత్పత్తి చేసి దేశంలోని రైతాంగానికి సప్లై చేస్తూ వందల కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారు. ముఖ్యంగా బ్యాగర్స్ %ఽ% స్టిచ్చర్స్ కార్మికులకు ప్లాంట్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఇవేకాక ప్రభుత్వ జీవోల ప్రకారం కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని అన్నారు. 26 రోజులు పని దొరకడం లేదని చేసిన పనికి సరైన వేతనాలు రావడం లేదని అన్నారు.ఈ యొక్క కార్మికుల సమస్యలపై అనేకసార్లు కంపెనీ యాజమాన్యాలకు కాంట్రాక్టర్లకు లేబర్ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకుం డా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్స్ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్స్ ఈ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలని కనీస వేతనాల జీవో లను మౌలిక సదుపాయాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదే విధంగా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్స్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ రామగుండం నియోజకవర్గం శ్యాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్. ఐ ఎఫ్ టి యు బ్రాంచి నాయకులు తిప్పని రాంకీ, కొండ్రా రూపేష్, ఆవుల రాకేష్, ముచ్చర్ల సతీష్ ,మానుక మధుకర్ ,మారం తిరుపతి సారం సంజీవ్, బొల్లం సంతోష్ పయ్యావుల శ్రీకాంత్, మల్యాల సతీష్, సారం సంజీవ్, ఆకుల రాకేష్, నల్గొండ సతీష్, వెంగళ శ్రీనివాస్, తాడూరు శ్రీకాంత్, వేణు ,బైరీ రాకేష్ ,ఆకుల రమేష్ ,పల్లె శ్రావణ్, మారం తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే-మాధవసేవ





**వీణవంక, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** మానవసేవే-మాధవసేవ అని నమ్మి, ప్రజలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడా ఉండదని, లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్ పటేల్ అన్నారు. వీణవంక మండలం, లస్మక్కపల్లి గ్రామంలో, ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో, ఆదిత్య హాస్పిటల్ సహకారంతో, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామాల్లో వస్తున్న వైరల్ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లో వైద్యపరంగా ఎవరికైనా సమస్యలుంటే వారిని చెక్ చేసి, వారికి ఉచితంగా వైద్య సేవలు చేశారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు, ఈ శిబిరంలో పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య రీత్యా గ్రామాల్లో విశేష సేవలందిస్తున్న ఆదిత్య హాస్పిటల్ వైద్య బృందానికి, ప్రజల గురించి అలోచించి, ప్రజలకు అవసరం అయ్యే వైద్యాన్ని ఉచితంగా అందించిన ప్రశాంత్ పటేల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సింగరేణి కోల్ కారిడార్ రోడ్డు పై కార్మికుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు



**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేఖరి:** రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో బిజెపి రామగిరి మండల అధ్యక్షులు మెలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సెంటనరి కాలనీ నుండి పోతన కాలనీ గోదావరిఖనికి వెళ్లే కోల్ కారిడార్ వేసి గత ఎనిమిది సంవత్సరాలు అవుతుంది ఇప్పుడు రోడ్ అంతా చెడిపోయి గుంతలుగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి సింగరేణి కార్మిక కుటుంబాలు చనిపోతున్నారు అయినా కూడా సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదు అన్నారు రోజుకు రెండు టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు కానీ కార్మికుల సంక్షేమం కోసం కార్మికులు వెళ్లే రహదారి ఇంత అధ్వానంగా ఉన్నా కూడా పట్టించుకోకపోవడం బాధాకరం కార్మిక యూనియన్లు కూడా ఈ రోడ్డు గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు సింగరేణి కార్మిక కుటుంబాలు గోదావరిఖనికి వెళ్లాలన్న మరియు డ్యూటీకి వెళ్లాలన్న ఈ యొక్క రోడ్డుపైన వేలాదిమంది కార్మికులు ఫస్ట్ షిఫ్ట్ సెకండ్ షిఫ్ట్ నైట్ షిఫ్ట్ కార్మికులు ప్రజలు వెళ్తూ ఉంటారు మరి సింగరేణి అధికారులు ఈ యొక్క రోడ్డును పట్టించుకోకపోవడం బాధాకరం ఆర్టిసి బస్సులు కూడా ఈ రోడ్డుపైన వస్తూ ఉంటాయి జెఎన్టియు కాలేజీ విద్యార్థులు రావాలన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు సెంటనరీ కాలనీ నుండి గోదావరిఖని వరకు కోల్ కారిడార్ రోడ్డును డబల్ రోడ్డు గా నూతనంగా చేసి సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తూ ఉన్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొలమూరి శ్రీనివాస్ తీగల శ్రీధర్ మెరుగు శ్రీకాంత్ కందుల రమేష్ కందుల మహేష్ రంజిత్ జానీ మైదా మహేష్ రాజబాబు సంజవ్ పాల్గొన్నారు

# పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కి సింగరేణి పాటుపడాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపు**



**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి సింగరేణి సంస్థ పాటు పడాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కోరారు. ఈ మేరకు రామగుండం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సమీపంలో నిర్వహించిన వన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా సి ఎం ఎం డి బలరాం నాయక్ మక్కన్ సింగ్ సి పి శ్రీనివాస్ ఏఐటీయూసీ సీతరామయ్య పాల్గొని వారు మాట్లాడుతూ మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిసిన ఒక ప్రాంతం ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా బొందల గడ్డగా మారిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అదేవిధంగా సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 500 మెగావాట్ల హైడ్రో విద్యుత్ కేంద్రంలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలోనే సింగరేణి ఆధ్వర్యంలో రామగుండం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సమీపంలో 500 మెగావాట్ల హైడ్రో పవర్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, కాలనీలలో విరివిగా మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఎన్ వి కె శ్రీనివాస్, రామగుండం సిపి శ్రీనివాసులు, మేయర్ అనిల్ కుమార్, జిఎం లలిత్ కుమార్ తో పాటు సింగరేణి అన్ని డిపార్ట్మెంట్లఅధికారులు, ఏఐటీయూసీ. యూనియన్ నాయకులు కార్మికులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

**- 2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది**
**- సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు, వ్యవసాయ అధికారులను కలవాలి**
**- మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ**
**- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్**



**హుజురాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** సాంకేతిక కారణాల వల్ల, రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు, రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు, ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రెట్కతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా, తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి, ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే, దాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా, లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే, ఇచ్చిన మాట తప్పకుండా, రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు, తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని, సంభందిత క్లస్టర్ వ్యవసాయ శాఖ అధికారుల దగ్గరకు వెళ్లి, పత్రాలను ఇస్తే, వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

# ఎస్.టి.పి.లో ఇల్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటా

**- సెప్టెంబర్ మొదటి వారంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి పట్టాలు ఇస్తామని హామీ**
**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్-**
**- కృతజ్ఞతలు తెలిపిన సిపిఎం జిల్లా కమిటీ**

**(గోదావరిఖని) ఆగస్టు 21 తెలంగాణ కిరణం విలేకరి:** సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ని కలిసి క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఏ.మహేశ్వరి మాట్లాడుతూ గోదావరిఖని గంగానగర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల క్రితం భూ పోరాటం చేసి ఇల్లు లేని నిరుపేదలకు సుమారు 350 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. వారు పక్కా నిర్మాణాలు చేసుకుని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఎస్ టి పి నిర్మాణం కింద 126 లో తొలగించడం జరిగింది. వీరికి తప్పకుండా న్యాయం చేస్తామని స్వయంగా ఎమ్మెల్యే ఇండ్ల కూల్చివేతకు ముందు హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే గారు అమెరికా నుండి వచ్చిన తరువాత ఈరోజు ఇండ్లు కోల్పోయిన వారందరినీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తీసుకెళ్ళి ఇండ్లు కోల్పోయిన వారికి మరో చోట ఇంటి స్థలాలు ఇవ్వాలని,మిగతా సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. అందుకు ఎమ్మెల్యే స్పందించి అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా సిపిఎం పార్టీ వేయించిన ఇండ్లలో కొన్ని ఇండ్లు తీసివేయాల్సి వస్తుందని, అందుకు సహకరించా లని సిపిఎం నాయకత్వాన్ని కోరడంతో వారు మంచి మనసుతో ఆలోచించి సహకరించినందుకు పార్టీ నాయకత్వానికి, పేదలకు ధన్యవాదాలు తెలిపారు. నా మాట మీద గౌరవంతో, నమ్మకంతో, విశ్వాసంతో మీరు అభివృద్ధి కోసం ఎలా సహకరించారో అదేవిధంగా నేను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలో ఇండ్లు కోల్పోయిన వారందరికి మరొక చోట ఇంటి స్థలాలు ఇస్తామని,మేమే స్థలాలను చదును చేసి లే అవుట్ లాగా చేసి ఇస్తామని,ఇంటి పట్టాలు ఇస్తామని,రోడ్లు,కరెంట్, మంచి నీళ్ళు మరియు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేదల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. అందుకు సిపిఎం పార్టీ నాయకత్వం బాధితుల పక్షాన,జిల్లా కమిటీ పక్షాన ఎమ్మెల్యే గారికి, మొదటి నుండి చర్చల్లో పాల్గొని సమస్య పరిష్కారం కోసం



ప్రయత్నించినా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్,ఏసిపి రమేష్, డిసిపి రాజు, సిఐ ఇంద్రసేన రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగమణి,అనూష, భవాని, క్రాంతి, మహేందర్,నవీన్, బి.మహేశ్వరి, దీప, శ్రీనివాస్, శౌకత్అలీ, గణేష్, రాజయ్య, భాస్కర్ లతోపాటు సుమారు 200 మంది పాల్గొన్నారు.

# మాల, ఉపకులాల, బంద్ విజయవంతం

**- సీనియర్ న్యాయవాది, మాల మహానాడు రాష్ట్ర నాయకులు వీరస్వామి**









**హుజురాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణతో, తమకు న్యాయం జరుగుతుందని, మాల కులం, ఉపకులాల సంఘాల ఆధ్వర్యంలో, బుధవారం రోజున నిర్వహించిన బంద్ విజయవంతమైందని, మాల మహానాడు రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది, చౌడమల్ల వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, వీరస్వామి మాట్లాడుతూ, అధికార పార్టీలో ఉన్న మాల కులం నాయకులారా, ప్రతిపక్షంలో ఉన్న మాల కులం నాయకులారా, అన్ని రాజకీయా పార్టీలలో, అన్ని మాల కుల సంఘాలలో ఉన్న కరీంనగర్ జిల్లాలోని మాల కుల, రక్త బంధువులు స్వచ్ఛంగా తరలివచ్చి, బందులో పాల్గొన్నారని, మన ఉనికికే ప్రమాదం వచ్చినప్పుడు, మనం ఏకతాటి పై నడవాలి, మా పార్టీలలో మా పెద్ద నాయకులు మమ్మల్ని దగ్గరికి రానివ్వరేమో అని చూడకుండా, కులానికి అన్యాయం చేయకండి. కులం పటిష్టతగా ఉంటే, ఏ రాజకీయ నాయకుడైనా మన వెంబడి తిరుగుతాడు. అందుకే నేటి బంద్ లో స్వచ్ఛందంగా మాల కులం, ఉపకులాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని, బందును విజయవంతం చేశారని వీరస్వామి వెల్లడించారు. బందులో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర నాయకులను, మాల, ఉపకులాల, న్యాయవాదులను, పోలీసులు, పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా కార్యదర్శి సీనియర్ న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మర్రి వెంకటస్వామి, బీఎస్పీ రాష్ట్ర నాయకులు, నిషాని రామచంద్రం, ముద్దమల్ల సుధాకర్, మ్యాదరి అశోక్ తోపాటు ఇతర సీనియర్ న్యాయవాదులు, మాల కుల, ఉపకులాల సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ "కాంగ్రెస్ పార్టీ"

**- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు**



**హుజురాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా రుణమాఫీ కానీ రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇచ్చిన మాటకు ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడే ఉంది అని, మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ. అర్హత ఉండి ఇంకా రుణమాఫీ కానీ రైతులు, ఎవ్వరు ఎటువంటి నిరుత్సాహానికి గురి కానవసరం లేదు అని, ఏలాంటి చెప్పుడు మాటలకు, ప్రలోభాలకు గురి అయి, ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని, మీడియా సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, రైతు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే నూతన విధి విధానాలతో, ప్రజా పాలన చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇలాంటి మహోన్నతమైన నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన, ప్రతి పక్షాలు లేని పోని అభాండాలు వేయడం సిగ్గు మాలిన చర్యగా బావించాలని తెలియజేయడం జరుగుతుంది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** బుధవారం రోజున ఉదయం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హుజురాబాద్ నియోజకవర్గం పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ







**జమ్మికుంట, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** బుధవారం రోజున, జమ్మికుంట మండలం, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో, డాక్టర్ హిమభిందు ఆధ్వర్యంలో, మరియు జమ్మికుంట 5వ వార్డులో డాక్టర్ చంధన ఆధ్వర్యంలో, ప్రభుత్వ వైద్య శిబిరములు నిర్వహించడం జరిగినది. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో, 45 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వరం ఉన్న వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. అదేవిధంగా, జమ్మికుంట 5వ వార్డులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి, వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించనైనది. అదేవిధంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధుల గురించి, రక్త హీనత గురించి, ఫోషకాహారం గురించి మరియు వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి డాక్టర్ హిమబిందు, డాక్టర్ చంధన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ హిమబిందు, డాక్టర్ చంధన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, రత్నకుమారి, 5వ వార్డ్ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఎఎన్ఎం రజిత, ఆశాలు సువర్ణ, సుజాత మరియు గ్రామస్తులు మొదలగు వారు పాల్గొన్నారు.

# యువత భవితను నిర్ణయించుటలో "గ్రంధాలయాలు" కీలక పాత్ర పోషిస్తుంది

**- చందుపట్ల జనార్ధన్, తెలంగాణ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు**



**హుజురాబాద్, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** బుధవారం రోజున, హుజురాబాద్ గ్రంథాలయ సంస్థ అధికారిణి కే. లక్ష్మి కి, డా. బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ ఎన్ఆర్ఐ సంస్థ తరపున, డా. బి.ఎన్. రావు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తూ, యువతీ యువకులు ఇట్టి పుస్తకాలను వినియోగించి, తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని కోరినారు. అదే విధంగా, తెలంగాణ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, గ్రంధాలయాలు యువత భవితను నిర్ణయించుటలో కీలక పాత్ర పోషిస్తాయని తెలుపుతూ, ఇట్టి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను, యువతీ యువకులు శ్రద్ధగా చదువుకుని, పోటీ పరీక్షలలో విజయం సాధించాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు, డా. రామ లింగారెడ్డి, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, డా. విద్యాసాగర్, వేల్పుల రత్నం, గంగిశెట్టి జగదీశ్వర్, సయ్యద్ మునీరొద్దీన్, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, మోరె సతీష్, పాఠకులు శ్రావణి, అరుణ్, అజయ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాస పోచమ్మ బోనాలు





**జమ్మికుంట, ఆగస్టు 21 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మండలం, పాపయ్యపల్లి గ్రామంలో, శ్రావణమాసం సందర్భంగా, పోచమ్మ తల్లి బోనాలను, గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాపయ్యపల్లి గ్రామంలో, శ్రావణమాసంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహిస్తుం టారు. శ్రావణ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఒక్క పొద్దులు ఉంటూ, పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తూ ఉంటారు. గ్రామంలోని గొడ్డు గోదా బాగుండి, పాడి పంట మంచిగా పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, పోచమ్మ తల్లి బోనాలను నేర్పిస్తారు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ యూత్ కార్యవర్గం

**పెద్దపల్లి** అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయి కమిటీలను ఎన్నిక చేసినట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. యువత జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షునిగా చిట్టవెన వినీత్ యాదవ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నర్ల సాయి కృష్ణ యాదవ్, పెద్దపల్లి మండలం యూత్ అధ్యక్షుడిగా భక్తుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా రేచవేన సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చెలుకల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షునిగా వేల్పుల చంద్ర కుమార్ యాదవులను నియామకం చేసినట్లు సాగర్ తెలిపారు.

ఈ మేరకు బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. రానున్న రోజుల్లో సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానుక శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్, అజయ్, అశోక్, తిరుమలేష్, అనిల్, కళ్యాణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలకు విచ్చేసే భక్తుల

## ఆరోగ్య భద్రత టిటిడి ప్రథమ కర్తవ్యం


**- హోటల్ యజమానులకు ఫాస్టాక్ (ఎఫ్ఓఎస్ టిఏసి) శిక్షణ**

**- టీటీడీ అదనపు ఈవో**



**తిరుమల :** తిరుమలకు వచ్చే భక్తులకు సరసమైన ధరలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్య భద్రతే టిటిడి అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. టిటిడి ఈవోశ్రీ జె. శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి ఆరోగ్య విభాగం, ఆహార భద్రత విభాగాలతో కలిసి తిరుమలలోని హోటళ్ల నిర్వాహకులకు, యజమానులకు తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ సత్సంగం హాల్లో బుధవారం నాడు జరిగిన శిక్షణా కార్యక్రమంలో అదనపు ఈవో ప్రసంగిస్తూ, అన్ని రకాల తినుబండారాలు ఫుడ్ సేఫ్టీ నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే వేలాది మంది భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం హోటళ్ళను నిర్వహించాలన్నారు. హోటళ్ల లోపల పరిశుభ్రత, ఆహార పదార్థాలు నిల్వ చేయడం, వడ్డించడం వంటి విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలించి క్రమబద్ధీకరించడం, తదితర విషయాలను నిశితంగా పరిశీలించాలని ఆయన హోటళ్ల వారికి చెప్పారు. తరువాత న్యూ ఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫైడ్ ట్రైనర్ శ్రీ సిహెచ్ ఆంజనేయులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఫుడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అన్ని రెస్టారెంట్‌లు మరియు తినుబండారాలలో అనుసరించాల్సిన పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య పద్ధతులు, ఆహారం చెడిపోవడం వల్ల కలిగే భౌతిక-రసాయన-జీవ ప్రమాదాలు, వృధా వంటి వాటి గురించి వివరించారు, నిబంధనలను ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలు వంటి అనేక అంశాలను తెలియజేశారు. టీటీడీ ఆరోగ్య శాఖ డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి మాట్లాడుతూ, ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి తిరుమలలో హోటళ్ల వ్యాపారులందరికీ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ రావు, తిరుపతి జిల్లా ఫుడ్ కంట్రోలర్శ్రీ జి. వెంకటేశ్వరరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జగదీష్, తిరుమలలోని హోటళ్ల వ్యాపారులు, టిటిడి అన్నప్రసాదం సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం



**సి.బెళగల్** సి.బెళగల్ మండలం బ్యాతోలి గ్రామంలో రోడ్డు పక్కలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు ఆకు తీగలు అల్లుకొని ట్రాన్స్ఫార్మర్ కనిపించని స్థితిలో ఉంది. విద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు పలుమార్లు ట్రాన్స్ఫార్మర్ ఎత్తు పెంచి, దాని చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విన్నవించిన పట్టించుకోలేదని తెలిపారు.

## గర్భిణీలకు శ్రీమంతాలు



**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం లో గర్భిణీ లకు బుధవారం సామాఖ్య శ్రీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ డి ఎస్తేరు రాణి గ్రామకూటమి నాయకులు మద్దిపాటి బాబి, వీర స్వాములు చిన్నారుల కన్నప్పరసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

### వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు

## సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**





**తిరుపతి :** వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో పనులలో భాగమైన 7 ఇండస్ట్రియల్ ఎస్టేట్ లకు నీటి సరఫరా పనులు, భూసేకరణ, ఆక్రమణల విషయాలు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, పిడి, నేషనల్ హైవే, ఎస్ ఈ, నీటిపారుదల, డీఎఫ్ఓ, అడవులు తదితర శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సదరు అంశాలపై అధికారులు దృష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నెల్లూరు విజయ రత్నం, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ చంద్రశేఖరయ్య, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఇ మదన్ మోహన్, ఏపీఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం డిటి స్వామినాథన్, తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు

## హత్యలను అరికట్టే సమగ్ర మహిళా చట్టాన్ని చేయాలి




**ఎమ్మిగనూరు** పట్టణంలో కోల్కతాలో ఆర్ జి కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మేడికో పై జరిగిన అత్యాచారం హత్య ఘటనపై సిఐటియు, అంగన్వాడి, ఆశ, ఆటో యూనియన్ల కార్యకర్తలు సోమప్ప సర్కిల్లో నిరసన కార్యక్రమం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి. గోవిందు , బి. రాముడు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బి. గోవర్ధనమ్మ, టౌన్ కార్యదర్శి ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ దేశంలో పసిపిల్లలు మొదలుకొని పండు వృద్ధుల వరకు మహిళలపై రోజురోజుకీ అత్యాచారాలు హత్యలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కోల్కతాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికో పై జరిగిన అత్యాచారం, హత్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ రాష్ట్ర హోం శాఖ మరియు ఆరోగ్య శాఖ నిర్వహిస్తూ ఒక మహిళ డాక్టర్ పై అత్యాచారం జరిగి హత్య చేసిన నిందితులకు సహకరించటం సహించరాన్ని నేరమని ఆమె తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఆసుపత్రి యజమాన్యానికి పశ్చిమబెంగాల్ పోలీస్ డిపార్ట్మెంట్ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కేసు దర్యాప్తును సిబిఐ కి అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు నివేదికను సిబిఐ అందజేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని కోరారు. ఘటనకు సంబంధించి అత్యాచారం, హత్య చేసిన నిందితులకు వెంటనే కఠిన శిక్షలు విధించాలని కోరారు. కోల్కతా ఘటన మరవకముందే మరలా యూపీలో మరో సంఘటన జరగటం దేశంలోని శాంతిభద్రతల పై ప్రజలకు నమ్మకం పోతుందని తెలిపారు. మహిళ రక్షణ కొరకు ప్రత్యేక కఠినమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు."ఏ దేశంలో అయితే మహిళ అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరగగలుగుతుందో ఆ దేశ ప్రజాస్వామ్యం నిలకడగా దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని"మహాత్మా గాంధీ గారు చెప్పిన నినాదం నేడు పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడుతున్నారని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోల్కత్తా ఘటన పై స్పందించాలని కోరారు. కోల్కతాలో జరిగిన ఘటన దేశంలో అన్ని వర్గాల ప్రజలను పోరాట మార్గంలో నడిపించిందని ఇప్పటికైనా బాధ్యులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలకు రక్షణ కల్పించినప్పుడే భారతదేశం వికసి త్ భారత్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు నీరజ, మహేశ్వరి, వరలక్ష్మి, చిట్టెమ్మ, లక్ష్మీదేవి, శశికళ, లతా రాణి, షమీం, గ్రేస్ అమ్మ, మేరీ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు శారద, విశాలాక్షి, శివలీల, రాధా, హాజీబీ, మహేశ్వరి, ఏఐకేఎస్ నాయకులు అబ్దుల్లా, సిఐటియు నాయకులు రమేష్, అహ్మద్, రాజు పాల్గొన్నారు.

### ఆళ్లగడ్డ నూతన డిఎస్పీగా

## రవికుమార్ పదవీ బాధ్యతలు



ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ నూతన డీ.ఎస్పీగా రవికుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా టౌన్ సిఐ చిరంజీవి, రూరల్ సీఐ కంబగిరి రాముడు, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా నూతన డిఎస్పీ ని కలిసి అభినందనలు తెలియజేశారు.

## సెలవు రోజుల్లో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ను విద్యాసంస్థల్లో నిర్బంధించడం తగదు



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ఇచ్చి సిబ్బందిని మాత్రం హాజరుకావాలని ఆదేశిస్తున్నారు. బంద్ రోజున రవాణా సౌకర్యాలు ఉండని పరిస్థితులలో సిబ్బంది విద్యాసంస్థలకు రావడం కష్టమవుతుంది అదేవిధంగా పిల్లలకు సెలవులు ఉండడం చేత ఇంటిదగ్గర పిల్లలను చూసుకోవడం కూడా ఇబ్బంది అవుతుంది. పట్టణంలోని శ్రీ చైతన్య నారాయణ,భాష్యం,లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం సంస్థల్లో టీచర్లను సెలవు హక్కు నిమిత్తం ఇళ్లకు పంపించడం జరిగింది జరిగింది.విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నప్పుడు సెలవు విద్యార్థికి మరియు సిబ్బందికి ఇద్దరికీ వర్తిస్తుంది. విద్యార్థులకు మాత్రమే సెలవులు ప్రకటించి సిబ్బందితో పని చేయించుకోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధము కావున సెలవు రోజుల్లో పని చేయించుకుంటున్న విద్యా సంస్థలపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా డిమాండ్ చేశారు.

## వాడచీపురుపల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ





**పరవాడ :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వాడచీపురుపల్లి గ్రామం లో మలేరియా పై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వి.కనక అప్పారావు మాట్లాడుతూ వర్షాలు కురియుట వలన నీరు పల్లపు ప్రాంతంలో నిలువ ఉండటం వలన దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నదిని దోమలు కుట్టడం వలన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఫైలేరియా (బోధకాలు ), మెదడువాపు వ్యాధి మొదలగునవి వస్తాయి అని చెప్పారు. ఈ వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని పాడైపోయినా సామాన్లు, పాత టైర్లు, పడేసిన కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు, రుబ్బిరోళ్లు, డిస్పొసబుల్ గ్లాసులు మొదలయినవి ఉండరాదని చెప్పారు

అవి ఉండడం వలన దోమలు లార్వా దశ నుండి ఇమగో దశ వరకు పెరుగుతాయి అని అన్నారు అందువలన వారానికి ఒక్కసారి అయ్యిన ఫ్రైడే - డ్రైడే గా పాటించవలెనని అన్నారు దీని వలన దోమలు పెరగకుండా ఉంటాయి. ఈ కార్యక్రమం లో డా. కనక అప్పారావు,హెల్త్ సూపెర్వైసర్ వి సత్యనారాయణ,ఎంపిహెచ్ఏ యు. సత్యనారాయణ, కె.ధనలక్ష్మి, ఏఎన్ఎంలు మొదలైనవారు పాల్గొన్నారు.

# సెబీ ఛైర్ పర్సన్ రాజీనామా చేయాలి

**విశాఖపట్నం** ఆదాని గ్రూప్ లో సెబీ చైర్మన్ మాధబి పూరి బుచ్ పెట్టుబడులు పెట్టారని వస్తున్న వార్తల నేదప్యంలో ఆమే తన పదవికి రాజీనామా చెయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గురుదీప్ సింగ్ సప్పల్ డిమాండ్ చేశారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆదానీ గ్రూపులో వెలాది కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సెబీ చైర్మన్ పై పలు ఆరోపణలు చేసిన ఆయన ... తక్షణమే ఆమే పదవికి రాజీనామా చెయాలని డిమాండ్ చేశారు. కూటమి పిలుపుతో దేశంలో అన్నీ ఈడీ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# తాడిపత్రి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## - ముగ్గురు మృతి




**అనంతపురం** తాడపత్రి మండలం కడప రోడ్డులో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ కారు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు తుది శ్వాస విడిచారు. ఈ ఘటనపై తాడపత్రి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది...

# బ్లూ కోల్ట్స్ సిబ్బందికి నూతన టాబ్స్

## - అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట** డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి. ప్రజల ధనమాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 రాగానే ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఈ సందర్భంగా మాట్లాడుతూ. రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్ పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, ప్రజల ధన మాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్కు రాకుండా వారు ఉన్న ప్రదేశానికి పోలీసులు సేవలందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల సేవలు తప్పనిసరిగా అవసరం అనుకున్నప్పుడు మాత్రమే ఆపద సమయాలలో డయల్ 100 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, మరియు బ్లూ కోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు ఘటనలో ఒకరి మృతి

**వికారాబాద్** వికారాబాద్ మండలం పీరంపల్లిలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురయిన వారిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. దుర్గయ్య అనే వ్యక్తి కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు.. విరోచనాలు కావడంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతున్న దుర్గయ్య మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మంగళవారం అస్వస్థతకు గురైన మిగతా వారందరూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలు తీసుకొని బాగానే ఉన్నప్పటికీ దుర్గయ్య మృతితో అస్వస్థతకు గురైన వారిలో సైతం ఆందోళన మొదలైంది.

# అరకులో భారత్ బంద్

**అరకు** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలం గా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కొన్ని వర్గాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవు తోంది. దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ తీర్పున కు వ్యతిరేకంగా భారత్ బంద్కు పిలుపునిచ్చాయి. ఏ.బి. సి. డి. లు గా వర్గీకరించిన ఎస్సీ. వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని కోరుతూ తలపెట్టిన భారత్ బంద్ అరకు లోయలో స్వచ్ఛందంగా వాణిజ్య సముదాయాలు హోటల్స్ ను మూసివేశారు. ఎక్కడ అవంచనియ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను కట్టు దిట్టం చేశారు.

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి అనకాపల్లి కలెక్టర్ ఎస్పీ రాక

**అనకాపల్లి** నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ , జిల్లా ఎస్పీ దీపిక పరామర్శించారు. ఆసుపత్రిలో చిన్నారుల తల్లిదండ్రులను జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చిన్నారులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అనుమతులు లేని ఆశ్రమాల వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు.

# ఆరాధన ట్రస్ట్ నిర్వహాహాకుడు పాస్టర్ కిరణ్ కుమార్ అరెస్టు

**అనకాపల్లి** చిన్నారుల మృతికి కారణమైన పరిశుద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన ట్రస్ట్ సర్వాకుడు పాస్టర్ కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేసారు. జిల్లా ఎస్పీ ఎం దీపికా మాట్లాడుతూ నిర్వాహకుడు కిరణ్ కుమార్ పై 304 పార్ట్ 2 సెక్షన్ కింద హత్యకేసు నమోదు చేసి అరెస్టు చేసాం. పరిశుద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన మందిరంలో 86 మంది చిన్నారులు ఉన్నారు.

దాతలు విరాళంగా ఇచ్చిన పాడైన బిర్యాని పిల్లలకు పెట్టడం వలన సంఘటన చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిన్న ముగ్గురు చిన్నారులు మృతిచెందగా, 35 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నిర్వాకుడు కిరణ్ కుమార్ అస్వస్థత గురైన విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చకుండా, ఇళ్లకు పంపడం వలన పరిస్థితి విషమించింది. ట్రస్ట్ నిర్వహణలో లోపాలున్నాయి. సంఘటనకు కారణమైన అందరి పైన చట్టపరమైన చర్యలు తప్పవు. ట్రస్ట్ కు లైసెన్సు, హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేవు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టామని అన్నారు.

# అకాల వర్షాల వల్ల పంట నష్టం పరిశీలన

## - జిల్లా సంయుక్త కలెక్టర్ బి నవ్య



**పత్తికొండ** నీట మునిగిన రైతుల యొక్క పంట పొలాలలో సందర్శించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి నవ్య అన్నారు పత్తికొండ మండలంలో నిన్న కురిసిన అకాల వర్షాల పంటల నీటి మునక కారణంగా గ్రామాలలో పంటల యొక్క నష్టాలను అంచనాలు వేయుటకు ఈరోజు జూటూరు చిన్న ఉల్లి మరియు పెద్ద ఉల్లి నలకదొడ్డి గ్రామాలను సందర్శించడం జరిగినది ఈరోజు మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా పంట వారీగా అంచనాలను వేయడం జరిగింది పత్తి 260 హెక్టార్లు వేరుశనగ 90 హెక్టర్లు కంది 107 ఎక్కార్లు సజ్జ 20 హెక్టార్లు జొన్న 20 హెక్టార్లు మొత్తము హెక్టార్లు 387 మంది అలాగే ఉద్యాన పంటలు ఉల్లిపాయ టమాటో మరియు ఇతర ఉద్యాన పంటలకు 324 హెక్టార్లను అంచనాలు వేసి 370 రైతుల యొక్క పంట పొలాలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడం జరిగింది దీనిపై జిల్లా అధికారులకి నివేదిక పంపించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి నవ్యమాట్లాడుతూ అకాల వర్షాల వలన పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా మండల స్థాయి అధికారులకు అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బందికి రెండు మూడు రోజుల తర్వాత నీట మునిగిన రైతుల యొక్క పంట పొలాలను సందర్శించి వారి పొలాలను ఈ పంటలో నమోదు చేసి నష్టపోయిన పంటల యొక్క అంచనాలను మరియు నష్టం జరిగిన పంటను ఫోటో తీసి ఈ పంటలో నమోదు చేయవలసిందిగా ఆదేశించడం అయినది నీట మునిగిన రైతుల యొక్క పంట పొలాలలో సందర్శించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం అయినది అలాగే పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మీ సహాయ సంచాలకులు పత్తికొండ ఏ మోహన్ విజయ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు ఉద్యాన శాఖ అధికారి డి దస్తగిరి ఎమ్మార్వో వెంకటలక్ష్మి ఒఇూ లు వీఆర్వోలు రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ సర్పంచులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది

# అచ్యుతాపురం సెజ్లో ఘోర ప్రమాదం

## - 18 మందికిపైగా తీవ్ర గాయాలు

**అనకాపల్లి** అచ్యుతాపురం సెజ్లోని ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలి ప్రమాదం సంభవించింది. ఘటనలో 18 మందికి పైగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో కాస్త పెను ప్రమాదం తప్పింది. ఘటనలో చుట్టూ గ్రామాల్లో పొగలు అలముకున్నాయి. ప్రజలు భయాందోళనలో వుండిపోయారు.

# విగ్రహం ధ్వంసమైనా పట్టించుకోరా...?




**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అనేందుకు అనేక ఉదాహరణలున్నాయి. త్రినేత్ర అతిథి గృహం ముందు వివిధ రకాల విగ్రహాలను సిమెంటుతో నిర్మాణం చేశారు. నెల రోజుల క్రితం ఒక నంది విగ్రహానికి పగుళ్లు వచ్చాయి. ఈ అతిథి గృహానికి ఎదురుగా ఆలయ పరిపాలన కార్యాలయం ఉంది. అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతిరోజు పగిలి పోయిన నంది విగ్రహాన్ని చూస్తూనే ఉన్నారు. అయితే కనీసం తొలగించే చొరవ కూడా తీసుకోవడం లేదు. ప్రతిరోజు ప్రముఖులు వచ్చి వెళ్లే మార్గంలో ఉన్న ఈ గ్రహాన్ని తొలగించడంతో పాటు కొత్త విగ్రహాన్ని నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. ఇఓ ఎస్ వి ఎన్ మూర్తి దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవలసి ఉంది...

# రైతు భరోసా కేంద్రం నకు, సొసైటీలకు ఎరువులు సప్లై చేయాలి

## - సీపీఎం. డిమాండ్

**కౌతాళం** మండలంలో ఈ సంవత్సరం ముందుగా వర్షాలు రావడం వల్ల రైతులు పత్తి, మిరప, వేరుశనగ, ఉల్లిగడ్డలు, కొర్రలు మొదలైన పంటలు వేసినారు. మండలంలో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మండలంలో మంచి వర్షాలు రావడం వల్ల రైతుల ఎరువుల కోసం ప్రైవేట్ అంగళ్లు చుట్టు తిరుగుతున్నారు .అంగడి యజమానులు రైతులును అవసరాలు చేసుకొని అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్నారు.. ప్రభుత్వము రైతులను దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా కేంద్రం నకు, సహకార సంఘాలకు (సొసైటీలు) ఎరువులు సప్లై చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేసినారు. గతంలో సొసైటీలకు ,రైతు భరోసా కేంద్రమునకు ఎరువులు రావడం వల్ల రైతులు స్థానికంగా ఎరువులు తీసుకుని పొలాలకు వేయడం వల్ల లగేజీలు ,ప్రయాణ ఖర్చులు, అధిక రేట్లు రైతులకు తగ్గేవి. కనుక వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి రైతులు నష్టపోకుండా ప్రవేట్ ఎరువుల వ్యాపారస్తుల నుంచి రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఎరువులు నుంచి రైతులను ఆదుకొనకపోతే రైతు సంఘంగా రైతులందరిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించినారు.

# ఏసీబీ అధికారులకే చుక్కలు చూపించిన స్వూర్తి రెడ్డి



**హైదరాబాద్** రంగారెడ్డి జిల్లా మణికొండ జల మండలి మేనేజర్ స్వూర్తి రెడ్డి ఏసీబీ అధికారులకు చుక్కలు చూపించారు. కొత్త నల్లా కనెక్షన్ కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఈమెను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే విచారణ కోసం తాను ఉంటున్న ఇల్లు అడ్రస్ చెప్పకుండా రెండు గంటల పాటు ఏసీబీ అధికారులను తప్పుదోవపట్టించారు స్వూర్తి రెడ్డి. చివరకు సరైన అడ్రస్ చెప్పడంతో పుప్పాల గూడలో ఆమె ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డివిజన్-18 మణికొండ మేనేజర్గా స్వూర్తిరెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. అయితే మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్మ ఉపేంద్రనాథ్రెడ్డి కొత్తగా నిర్మించుకున్న భవనానికి కొత్త నీటి కనెక్షన్లు తీసుకునేందుకు అధికారులను కలిశాడు. ఈ క్రమంలో నీటి కనెక్షన్ కోసం స్వూర్తి రెడ్డి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మేనేజర్ స్వూర్తిరెడ్డి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# తాడిపత్రిలోనే ఉంటా...

## - జేసీ ఆరాచకాలపై పోరాడుతా

**అనంతపురం :** తాడిపత్రిలో పరిస్థితి ప్రస్తుతానికి అదుపులోకి వచ్చినప్పటికీ భవిష్యత్లో ఎప్పుడైనా మరోసారి ఘర్షణలు జరిగే ప్రమాదం లేకపోలేదు. తాజాగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేసిన కామెంట్స్ అందుకు సాక్ష్యంగా మారుతున్నాయి. తాను కచ్చితంగా తాడిపత్రిలోనే ఉంటానంటున్న వైసీపీ నేత... జేసీ అరాచకాలపై పోరాటం కొనసాగిస్తానంటూ చెప్పుకొచ్చారు. ఎన్నికల అనంతరం చాలా కాలం తర్వాత తొలిసారి పెద్దారెడ్డి తాడిపత్రి రావడంతో ఒక్కసారి ఆ ప్రాంతం భగ్గమంది. ఆ ప్రాంతంలోకి పెద్దారెడ్డి వస్తే ఘర్షణలు తలెత్తి ప్రమాదం ఉందని చెప్పినా ఆయన రావడంతో టీడీపీ వర్గీయులు తిరుగుబాటు చేశారు. అధికారుల అనుమతి లేకుండా ఎలా వస్తారంటూ ఆయన్ని నిలదీసేందుకు పెద్దారెడ్డి ఇంటి వైపుగా వెళ్లారు. పోలీసులు కలుగు చేసుకోవడంతో అక్కడ ఘర్షణపూరిత వాతావరణం నెలకొంది. పెద్దారెడ్డి ఇంటిని చుట్టుముట్టిన జేసీ అనుచరులు దాడికి యత్నించారు. ఇంతలో ఆయన వెళ్లిపోయారని తెలుసుకొని వెళ్లిపోతున్న టైంలో వైసీపీ లీడర్, పెద్దారెడ్డి అనుచరుడు మురళి గన్ చూపించి కవ్వింపు చర్యలకు దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేతిరెడ్డి పెద్దారెడ్డి తనకు కావాల్సిన కొన్ని పత్రాల కోసం తీసుకొని వెళ్లిపోయినప్పటికీ పరిస్థితులు వేడెక్కాయి. వైసీపీ టీడీపీ శ్రేణులు దాడులు చేసుకున్నారు. కందిగోపుల మురళి ఇంటిని, కార్లను ధ్వంసం చేశారు. వీటన్నింటిపై స్పందించిన పెద్దారెడ్డి తాను ఇలాంటి వాటికి భయపడే వాడిని కానన్నారు. చట్టపరిధిలో ఏం చేయాలో అది చేస్తానని అన్నారు. జేసీ అక్రమాలపై పోరాడుతూనే ఉంటానని చెప్పారు. టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడిన నేతలకు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ దాడిలో వద్ద రఫీ అనే వైపీసీ కార్యకర్తపై దాడి చేశారని అందకే తమ కార్యకర్తలు తిరగబడ్డారని పెద్దారెడ్డి చెబుతున్నారు. అధికారంలో ఉన్న జేసీ అరాచకాలపై పోరాడానని తనపై కక్ష పెంచుకున్నారని అన్నారు. జేసీ బ్రదర్స్ ఎన్ని కుట్రలు చేసినా తాను మాత్రం తాడిపత్రి వెళ్లి తీరుతాను అన్నారు.

# మీకు చెబితే అర్థం కాదా

## - ఆళ్లను మందలించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ :** తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. తెలంగాణలో పదేళ్ల క్రితం జరిగిన ఓటుకు నోటు కేసులో టీడీపీ చీఫ్ చంద్రబాబును కూడా నిందితుడిగా చేర్చాలని కోరుతూ మంగళగిరి వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి గతంలో సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణను సీబీఐకు అప్పగించాలని, తద్వారా కేసులో పారదర్శకత పెరుగుతుందని మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎన్నోసార్లు విచారణ జరిపి వాయిదా వేస్తూ వచ్చింది. తాజాగా వాటిని కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది.

# జనగాంలో 47 మంది టీచర్లకు షోకాజ్

**వరంగల్ :** జనగాం జిల్లాలోని వివిధ పాఠశాలలో విద్యార్థుల హాజరు 25 శాతం కంటే తక్కువగా ఉన్నందుకు ఏకంగా 47 మంది ప్రధానోపాధ్యాయులకు షో కాజ్ నోటీసులు జారీచేశారు. జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రజ్వాన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి తాజాగా ఈ షాకాజ్ నోటీసులు ఇచ్చారు. అంతటితో ఆగకుండా 60 కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులకు అఒ లీవ్ లను శాంక్షన్ చేసినందుకు హెడ్ మాస్టర్ లను బాధ్యులుగా చేస్తూ ఏడుగురు హెడ్ మాస్టర్ లకు జనగామ జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. మొత్తం 54 మంది హెచ్ఎంలకు జిల్లా విద్యా శాఖ అధికారి రాము షోకాస్ నోటీసులు జారీ చేశారు. షో కాజ్ నోటీసులు అందుకున్న వారిలో ప్రాథమిక, హై స్కూల్ హెడ్ మాస్టర్ లు ఉన్నారు.

# ప్రతిపక్ష నేతగా బొత్స సత్యనారాయణ

**వరంగల్ :** ఏపీ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బొత్స సత్యనారాయణ నియామకం అయ్యారు. ఫ్లోర్ లీడర్ పదవికి లేళ్ల అప్పిరెడ్డి రాజీనామా చేశారు. బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం దూరంగా ఉండడంతో వైసీపీ నుంచి బొత్స సత్యనారాయణ మాత్రమే బరిలో ఉన్నారు. దీంతో ఆయనే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తన ఛాంబర్లో బొత్స సత్యనారాయణతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, సంయుక్త కార్యదర్శి యం.విజయరాజు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో లక్షా 20వేల ఇళ్లు

**విజయవాడ :** వంద రోజుల్లో లక్షా 20వేల ఇళ్ల నిర్మాణమే లక్ష్యమన్నారు మంత్రి కొలుసు పార్థసారథి. రాబోయే రోజుల్లో మొత్తంగా 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సమీక్షించిన ఆయన.. గత ప్రభుత్వం సాధ్యాసాధ్యాలు పరిశీలించకుండా భూములు తీసుకుందన్నారు. రాజకీయ కక్షపూరిత ఆలోచనలు కారణంగా ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందిపడ్డారన్నారు. 2014-2019 గృహ నిర్మాణాలపై కొన్ని ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని.. వాటికి కూడా డబ్బు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు పార్థసారథి. గత ప్రభుత్వంలో గృహనిర్మాణాలను వ్యాపార ధోరణిలో చూశారని విమర్శించారాయన. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇళ్ల నిర్మాణాలను క్వాలిటీ చెక్ చేస్తామన్నారు మంత్రి పార్థసారథి. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని.. అయితే రుణం తీసుకుని ఇల్లు నిర్మాణం చేపట్టని వారు భవిష్యత్తులో ఇబ్బందిపడతారన్నారు.

ఏపీలో కొత్త ఇల్లు నిర్మించుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.4 లక్షలు ఆర్థిక సాయం అందించనున్నాయి. దీంతో పాటు ఉపాధి హామీ పథకం కింద అదనంగా రూ.30 వేలు సైతం చెల్లిస్తారు. కాగా గృహ నిర్మాణాల్లో మట్టి కోసం కొత్త విధానం ఆలోచించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మట్టికి బదులుగా ఫ్లై యాష్ను ఉపయోగించే విధంగా ఆలోచన చేస్తున్నామన్నారు. మంత్రి పార్థసారథి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చింది వైసీపీ. తమ హయాంలో కోట్లాది రూపాయల భూముల్ని పేదలకు పంచామన్నారు ఆ పార్టీ నేత కాకాణి గోవర్ధన్. ఎన్నికల సమయంలో ఇళ్ల నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు లక్షన్నర మాత్రమే ఇస్తాననడం సరికాదన్నారాయన. గత ప్రభుత్వం వరదలొచ్చే ప్రాంతాల్లో పేదలకు ఇళ్లు కేటాయించిందని అధికార టీడీపీ విమర్శిస్తుంటే.. వైసీపీ మాత్రం తమ నిర్ణయాలతో ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందంటోంది. మొత్తానికి పేదలకు ఇళ్ల కేటాయింపుపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది



## టాలెంట్‌కు వేదికగా
# సోషల్ మీడియా
### ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి

ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభ మైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్‌మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరమే ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆమెను సెలెక్ట్ చేయడం తన ఒక్కడి నిర్ణయం కాదని.. చిత్రబృందం మొత్తం నిర్ణయమని ఆయన తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వీ విషయానికి వస్తే.. ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా ఆమె యువతకు సుపరిచితురాలు. హిందీతో పాటు, తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్‌లు ఎంతగానో అలరిస్తాయి. దాదాపు 7 లక్షల మంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది.

## రాముడి పాత్రధారికి
# ప్రశాంత చిత్తం అవసరం



నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. 'రామాయణ' పేరుతో ఇది రానుంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ రాముడిగా కనిపించనున్నారు. అయితే, రాముడిగా ఈ హీరోనే ఎంపిక చేసుకోవడంపై తాజాగా బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నేను రణ్‌బీర్‌తో కలిసి చాలా ప్రాజెక్ట్‌లకు వర్క్ చేశాను. నటనలో ఆయనతో ఎవరూ పోటీ పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఇందులో అగ్రనటీనటులు భాగం కానున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. మొదటి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక దీని వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌ల కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్ఈజీ (ఆఔఇఉ)తో సంప్రదింపులు జరిపిందట. ఈ సినిమాకు తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను చిత్ర బృందం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం.

# సరిపోదా శనివారం...
## మీ అందరితో కలసి చూస్తా
### - హీరో నాని సంచలన ప్రకటన





నాని హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 29న విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాని సినిమా గురించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. అభిమానులను ఉద్దేశించి నాని మాట్లాడుతూ.. 'మన మధ్య ఒక నమ్మకం, బంధం ఉంది. మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే సినిమా ఇది. ఇప్పుడే చెబుతున్నా సినిమా హాళ్లు.. సినిమా హాళ్లలా ఉండవు. కాన్సర్ట్స్‌లా మారనున్నాయి. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అదరగొట్టేస్తున్నారు. ఈ చిత్రాన్ని మీ అందరికీ చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సుదర్శన్ 35 ఎంఎంలో మీ అందరితో కలిసి సినిమా చూస్తా. నాతో సినిమా చూడ్డానికి వచ్చే ప్రతి అభిమాని చేతికి ఇలాంటి వస్త్రాన్ని కట్టుకుని రావాలి. కలుద్దాం. కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. 24న ప్రీ రిలీజ్ జరగనుంది. ఆరోజు చాలా విశేషాలు చెబుతాం అని అన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ.. ఎస్.జె.సూర్య గురించి ముఖ్యంగా చెప్పాలి. 'గేమ్ ఛేంజర్' షూట్‌లో ఆయన ఎక్కువగా 'సరిపోదా శనివారం' గురించే మాట్లాడుతున్నారు. ఈ సినిమా విశేషాలను చెబుతున్నారు. దీనికి సంబంధించిన విషయాలను నాకు తరచూ షేర్ చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి. ట్రైలర్ రిలీజ్ అయిన వెంటనే నాని, నిర్మాత దానయ్య, దర్శకుడు వివేక్‌కు కాల్ చేశా. 'ఎంసీఏ', 'దసరా' చిత్రాలను ఇది తప్పకుండా బీట్ చేస్తుందని నేను నమ్ముతున్నా అని తెలిపారు. గతంలో నేనొకసారి దిల్‌రాజును కలిశా. ఎలాంటి దర్శకులతో వర్క్ చేయాలనుకుంటున్నావు? అని ఆయన నన్ను అడిగారు. దానికి నేను వేణు మంచి దర్శకుడని.. చక్కగా సినిమాలు తెరకెక్కిస్తున్నాడని.. అలాంటివారితో వర్క్ చేయాలని ఉందని చెప్పా. అది మేము సరదాగా మాట్లాడుకున్నాం. కొన్ని రోజులకు అది బయటకు వచ్చింది. మా కాంబోలో తప్పకుండా సినిమా ఉంటుంది. అది ఎప్పుడు అనేది చెప్పలేనని నాని తెలిపారు.



## కథకు తగ్గ పాత్రను చేయడం
# ఇష్టం: శ్రీనిహ


చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రతిభ కలిగిన నటీనటులున్నారని, అలాంటి వారికి సినిమాల్లో అవకాశాలు రాకపోవడం ఎంతో బాధగా ఉందని యువ నటి శ్రీనిహ అన్నారు.'50-50' చిత్రంలో హీరోయిన్ చెల్లెలి పాత్ర ద్వారా తమిళ వెండితెరకు పరిచయమైన శ్రీనిహ 'ఆణ్ దేవతై', 'సైకో', హీరో సంతానం నటించి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'ఇంగే నాంగ దాన్ కింగు' వంటి చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. ప్రస్తుతం '8 తోట్టాగల్' ఫేం వెత్రి, సీనియర్ నటుడు సత్యరాజ్ ప్రధాన పాత్ర లో తెరకెక్కుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ మూవీలో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్‌గా నటించడానికి అన్ని రకాల అర్హతలున్నప్పటికీ ఆమెకు కేవలం చిన్నచిన్న పాత్రలకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు తన సినీ ప్రయాణంపై ఆమె స్పందిస్తూ, 'కంటెంట్ బాగుంటే ఎలాంటి పాత్ర అయినా పోషించేందుకు సిద్ధంగా ఉన్నాను. నృత్య శిక్షణ సమయంలో ఉన్నప్పుడు తొలిసారి మోడలింగ్‌లో అవకాశం రావడంతో అంగీకరించి అప్పటినుంచి అనేక వాణిజ్య ప్రకటనలో నటించానని తెలిపింది. తర్వాత సినిమాల్లో నటించే అవకాశం వరించిందరని, దర్శక ద్వయం జేడీ-జెర్రీలతో కలిసి పనిచేశానుని తెలిపింది. అయితే ఆ తరహా ఒకే తరహా, గ్లామర్ ఎక్స్‌పోజింగ్ పాత్రలు వరుసగా వస్తుండటంతో వాటిని నిరాకరించానని పేర్కొంది. కథ డిమాండ్ చేస్తే గ్లామర్‌గా నటించడంలో తప్పులేదనీ, కేవలం సినిమా కోసం గ్లామర్‌గా నటించడం ఇష్టం లేదు. వైవిధ్యభరితమైన పాత్రల్లో నటించాలన్నది నా కోరిక. సంతానంతో కలిసి నటించడం మంచి అనుభవం. ఆయన నన్ను కోలీవుడ్ ప్రియాంకా చోప్రాగా వర్ణించడం మరిచిపోలేని అనుభూతి. తమిళ చిత్రపరిశ్రమలో కేవలం హీరోయిన్ పాత్రలకు మాత్రమే కాకుండా, ఇతర పాత్రలకు కూడా తమిళ కళాకారులకు అవకాశాలివ్వాలన్నారు. విలన్‌తో సహా అన్ని రకాల పాత్రలు పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.

## భారతీయ చిత్రపరిశ్రమపై
# చిన్నచూపు: రిషబ్ శెట్టి



బాలీవుడ్ చిత్రపరిశ్రమపై కాంతార హీరో సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతదేశాన్ని బాలీవుడ్ చిత్రాలు తక్కువ చేసి చూపిస్తున్నాయన్నారు. ఇటీవలే ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతీయ సినిమాలు, ముఖ్యంగా బాలీవుడ్ చిత్రాలు భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయి. ఈ కళాత్మక చిత్రాలను గ్లోబల్ ఈవెంట్‌లకు ఆహ్వానిస్తారు. రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతారు. నా దేశం, నా రాష్ట్రం, నా భాష.. వీటన్నింటి గురించి సానుకూలంగా ఎందుకు చూపించకూడదు..? దేశం గర్వపడేలా సినిమాలు తీయాలని ప్రయత్నిస్తున్నాను. నా సినిమాల ద్వారా భారతదేశాన్ని పాజిటివ్ నోట్‌లో చూపించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లోనూ ఈ చిత్రం సత్తా చాటింది. ఈ సినిమాలో నటనకు గానూ రిషబ్ షెట్టి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడమే కాకుండా.. ఉత్తమ ప్రేక్షక ఆదరణ అందించిన చిత్రంగా కాంతార నిలిచింది. దీంతో రిషబ్ శెట్టిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## పుష్ప-2 పై ర్యూమర్స్
# కంటిన్యూ...




ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహాగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి.అయితే ఇవన్నీ అసత్య ప్రచారాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.